567) శుద్ధవసంతం

ప॥ కాలములారును గలిగి నీకు నిదె । బాలకి యందే పైపై నీకు ॥

చ॥ పతి కొప్పు విరులు జల జల రాలిన । లతల వసంతకాలము నీకు ।
కతగా దన మైకాకలు చూపిన । అతి వేసవికాల మప్పుడేనీకు ॥

చ॥ కాగిటి చెమటల కడునిను దడిపిన । కాగల తొలకరి కాలమది ।
వీగని చూపుల వెన్నెల చల్లిన । రాగిన మతికి శరత్కాలంబు ॥

చ॥ లంచపు బులకల లలన నీరతుల । కంచపు హేమంత కాలమది ।
యెంచగ శ్రీవేంకటేశ వలపుసతి । పంచ శిశిరకాల వైభవ మాయ ॥